రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 22, 2014

# విఫలమైన కాంగ్రెస్, అరాచక ఎ.ఎ.పి., ఉనికిలోకిరాని మూడవ ప్రత్యామ్నాయాల ప్రభావం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గత కొద్ది రోజులుగా దేశంలో తలెత్తుతున్న రాజకీయ పరిణామాలపై అవగాహన పెంచుకొనేందుకు అవకాశం ఇచ్చాయి. బీజేపీలో ఉన్న మాకు భవిష్యత్తు ఉత్తేజకరంగా ఉన్నది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించింది. గత కొద్ది సంవత్సరాలుగా యు.పి.ఎ. కూటమి యొక్క పాలన చాలా చంచలత్వంతో కూడి, ఉత్తేజపరిచే స్థాయిలో లేదు. అన్నీ అభిప్రాయ అంచనాల ప్రకారం 2014 సార్వత్రిక ఎన్నికల క్రమంలో వారి నాయకులు పొందే ప్రజాదరణ నరేంద్ర మోడీ కంటే చాలా తక్కువగా ఉన్నది. దాదాపు అన్నీ రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ బలాన్ని కోల్పోయేట్టున్నది. 2009లో ఆ పార్టీ సాధించిన ఫలితాలను అదిప్పుడు ఏ రాష్ట్రంలోనూ దాటేట్టు కనబడడం లేదు. ఎన్నికలు దగ్గరయ్యే కొద్దీ బీజేపి ముందంజ ఇంకా స్పష్టం కానున్నది. అంతేగాకుండా, బీజేపి బలంగా లేని ప్రాంతాల్లో కూడా అది బలం పుంజుకొంటున్నది. తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దాని బలం అంతంత మాత్రంగా ఉండేది, కానీ ఇప్పుడు వెలువడుతున్న ఎన్నికల అభిప్రాయ సేకరణల ప్రకారం అక్కడ కూడా ఓటర్లు బీజేపి వైపు మొగ్గుతున్నారు. ఎన్నికలు దేశ నాయకున్ని ఎన్నుకొనే స్థాయికి చేరితే, నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిని చేసే ప్రక్రియలో దానికి ప్రజాదరణ ఇంకా పెరుగుతుంది.

బీజేపిని సాంప్రదాయకంగా వ్యతిరేకించేవారు ఇంతకి ముందు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపేవారు. ఇప్పుడు బీజేపీని గానీ, మోడీని గానీ ఆపగలిగిన సత్తా దానికి ఉన్నది అన్న నమ్మకాన్ని వారు కోల్పోయారు. బీజేపిని ఆం ఆద్మీ పార్టీ (ఎ.ఎ.పి.) ఆపుతుందని వారు అతిస్వల్ప కాలం భావించారు. కానీ రాజకీయాల్లో ఒక వారం అనేది సుదీర్ఘకాలం అని ఎ.ఎ.పి. నిరూపించింది. అది ఆమోదించరాని, బాధ్యతారాహిత్యమైన ప్రవర్తనను ప్రదర్శించింది. ఒక పోలీసు అధికారిని బదిలీ చేయకుంటే అది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆటంకం కలిగించే స్థాయికి వెళ్ళింది. ఎ.ఎ.పి.తో ఎలా వ్యవహరించాలో తెలియక కాంగ్రెస్ పార్టీ సతమతమైనది. అది ఎ.ఎ.పి.ని విమర్శించిందిగానీ, చర్య తీసుకోవడానికి

వెనకాడింది. చివరుకి, ఎ.ఎ.పి.కి అది ఒక బలహీనమైన అవకాశాన్ని ఇచ్చింది, ఎ.ఎ.పి. దానిని వెంటనే స్వీకరించింది. ఎ.ఎ.పి. యొక్క బాధ్యతా రాహిత్యమైన ప్రవర్తన, దాని ముందు కాంగ్రెస్ పార్టీ రాజీపడడం, దేశానికి స్థిరమైన ప్రభుత్వాన్ని ఇవ్వగలిగిన పార్టీ యొక్క అవసరాన్ని మరింతగా పెంచింది.

వచ్చే లోక్ సభలో ఒక్క పార్టీ మాత్రమే మూడంకెల లెక్కలో సీట్లను పొంది ముందంజలో ఉంటుందని ఇప్పటి అంచనాలు చెబుతున్నాయి. ముందంజలో ఉన్న పార్టీకి దాని వెనుకన ఉన్న పార్టీకి మధ్య సీట్లలో చాలా వ్యత్యాసం ఉండనున్నది. మిగిలిన పార్టీలు సంపాదించే సీట్లను వేళ్లపై లేక్కేట్టవచ్చు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటుచేస్తారు? ఈ ప్రశ్నకు జవాబు ఓటర్ల మొగ్గును నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. భారత దేశం ఒక చిన్న మౌళికసత్తా కలిగి, వివిధరకాల కూటములకు ఆశ్రయమిచ్చిన పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంను సహించగలదా? దీని జవాబు ఎదురులేని నిర్ణయానికి దారి తీస్తుంది, అది ఏమిటంటే, భారత దేశం ఒక బాధ్యతాయుత ప్రభుత్వాన్ని, స్థిరమైన రాజకీయ పరిస్థితులు నెలకొలిపి, ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించే వారు కావాలి. అది పెట్టుబడుల చక్రాన్ని పునరుద్ధరించాలి. ఇవన్నీ అంశాలు ముందంజలో ఉండే పార్టీ అభ్యున్నతికి మరింత దోహదపడతాయి. విఫలమైన కాంగ్రెస్, అరాచక ఎ.ఎ.పి., ఉనికిలోకిరాని మూడవ ప్రత్యామ్నాయం, అన్నీ కలిసి బీజేపి, మోడీల ఎదుగుదలను ప్రోత్సహిస్తాయి.

✲✲✲✲✲